Registered No. HSE/49. [Price : Rs.2-00 Paise

ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

No. 16 ] AMARAVATI, FRIDAY, 16th SEPTEMBER, 2022.

## ANDHRA PRADESH BILLS

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 16th September, 2022.

## L. A. Bill No. 16 of 2022

### A BILL FURTHER TO AMEND THE INDIAN STAMP ACT, 1899 IN ITS APPLICATION TO THE STATE OF ANDHRA PRADESH.

Be it enacted by the Legislature of the State of Andhra Pradesh in the seventy - third year of the Republic of India follows:-

1. (1) This Act may be called the Indian Stamp (Andhra Pradesh Amendment) Act, 2022. Short title, extent and commencement.

(2) It extends to the whole of the State of Andhra Pradesh.

(3) It shall be come into force on such date as the State Government may, by notification in the Andhra Pradesh Gazette, appoint.

2. In the Indian Stamp Act, 1899, as in force in the State of Andhra Pradesh, in Schedule I-A, in article 33, after existing clause (c), the following shall be added, namely,- Amendment to Schedule I-A. Central Act II of 1899.

"(d) Where the License is granted by owner or any person for rent or fee or revenue share or profit or by whatever name it is called for promotion of or furtherance of interest including business activity, executed by and between individuals, proprietary concerns, Companies, Firms, any other Organisations in relation to dealing with any Goods / Services with specified Name/Brands or any intellectual property with the Franchisees/Trade Partners/ Distributors

| | | |
|---|---|---|
| (i) | Where the license purports to be for a term not exceeding one year. | Rs. 1000/- |
| (ii) | Where the license purports to be for a term exceeding one year but not exceeding 10 years. | Rs. 1000/- per every Year or part thereof. |
| (iii) | Where the license purports to be for a term exceeding 10 years. | Rs.25000/- |

## STATEMENT OF OBJECTS AND REASONS

Due to increase in the business activity in the State, several National, Multi/ International etc., Companies, Firms, individuals or other Organisations engaged in the Business of apparels, Electronics, or any Goods / Services with specified Name/ Brands and Sub Brands having an outstanding reputation and good will in domestic and international market, operate their business or any furtherance through owned retail outlets, franchisees, trade partners, distributors etc. With a view to expand their business, these individuals/ Organisations engage local Dealers, Franchisees, Distributors as their Business partners and supply the stock on consignment basis to them at the schedule premises. These Franchisees are required to deliver/sell the stipulated products in the schedule premises in accordance with the terms and conditions specified by the Principal Organisation.

For the afore said purpose, the Principal Organisation enters into Agreements and License the said Franchisees etc., to deliver / sell their Branded or Sub Branded Products for a specified period, The agreements through which the license is granted contain clauses relating to period of license and consideration to be paid to the Licensee i.e. local Franchisee in the shape of share in the profit or share in Net sales value or rent or fee etc., on monthly basis or annual basis or any lump sum amount.

At present these types of documents are not covered under Article 33 of Schedule-IA to Indian Stamp Act, 1899. Generally, the above documents are mainly executed in the context of promotion of or furtherance of interest in business which needs encouragement as they will help in growth of business activity in the State. In order to maximize the benefits to the Business community and in larger public interest, it is felt desirable to include the above type of License deeds in new clause (d) of Article 33 with a lesser stamp duty.

Therefore, the Bill seeks to give effect to the above measure.

**DHARMANA PRASADA RAO,**
*MINISTER FOR REVENUE,*
*REGISTRATION & STAMPS*

## MEMORANDUM REGARDING DELEGATED LEGISLATION

Clauses 1(3), of the Bill authorize the Government to issue notification in respect of the matters specified therein and generally to carry out the purposes of the Act.

As such, the notification issued, which is intended to cover matters mostly of procedural in nature is to be laid on the table of both Houses of the State Legislature and will be subject to any modifications made by the Legislature.

The above provision of the Bill regarding delegated legislation are thus of normal type and mainly intended to cover matters of procedure.

**DHARMANA PRASADA RAO,**
*MINISTER FOR REVENUE,*
*REGISTRATION & STAMPS*

**MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY.**

The Indian Stamp (Andhra Pradesh Amendment) Bill, 2022, after it is passed by the State Legislature, may be reserved by the Governor for consideration and assent of the President under Article 254(2) of the Constitution of India.

**DHARMANA PRASADA RAO,**
MINISTER FOR REVENUE,
REGISTRATION & STAMPS

**P. BALAKRISHNAMACHARYULU,**
*SECRETARY TO STATE LEGISLATURE.*

# ఆంధ్రప్రదేశ్ బిల్లులు

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో 2022, సెప్టెంబర్ నెల, 16వ తేదీన ప్రవేశపెట్టబడినది.

## 2022లోని 16వ శాసనసభ బిల్లు

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమునకు వర్తింపచేయుటలో భారత స్టాంపు చట్టము, 1899ను ఇంకనూ సవరించుటకైన బిల్లు.**

భారత ప్రజారాజ్యపు డెబ్బై మూడవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలిచే ఈ క్రింది విధముగా శాసనము చేయబడినది:-

సంగ్రహనామము విస్తరణ మరియు ప్రారంభము.

1. (1) ఈ చట్టమును భారత స్టాంపు (ఆంధ్రప్రదేశ్ సవరణ) చట్టము, 2022 అని పేర్కొనవచ్చును.

(2) ఇది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమంతటికీ వర్తించును.

(3) ఇది రాష్ట్ర ప్రభుత్వము ఆంధ్రప్రదేశ్ గెజెట్‌లో అధిసూచన ద్వారా నియతము చేయునట్టి తేదీన అమలులోనికి వచ్చును.

అనుసూచి I-ఏకు సవరణ. 1899లోని IIవ కేంద్ర చట్టము.

2. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అమలులో ఉన్నట్టి భారత స్టాంపు చట్టము, 1899, అనుసూచి I-ఏలోని 33వ అనుచ్ఛేదములో ప్రస్తుతమున్న ఖండము (సి) తరువాత ఈ క్రింది దానిని చేర్చవలెను, అదేదనగా,-

"(డి) ఫ్రాంచైజీలు/వర్తక భాగస్వాములు/పంపిణీదారులతో నిర్దిష్ట నామము/బ్రాండ్‌లు లేదా ఏదేని మేథో సంపత్తితో ఏవేని వస్తువులు/సేవలతో వ్యవహరించుటకు సంబంధించి వ్యక్తులు, యాజమాన్య వ్యాపార సంస్థలు, కంపెనీలు, ఫర్మ్‌లు, ఏవేని ఇతర సంస్థలచే మరియు వాటి మధ్య కుదుర్చుకొనిన వ్యాపార కార్యకలాపముతో సహా ఆసక్తిని ప్రోత్సహించుటకు లేదా పురోగమనం కొరకు అద్దె లేదా ఫీజు లేదా రెవెన్యూ వాటా లేదా లాభం లేదా అది ఏ పేరుతో పిలువబడినప్పటికీ దాని కోసం యజమాని లేదా ఎవరేని వ్యక్తిచే లైసెన్సు గ్రాంటు చేయబడినపుడు.

| | | |
|---|---|---|
| (i) | ఒక సంవత్సరానికి మించని కాలావధికి లైసెన్సును ఉద్దేశించినపుడు. | రూ. 1,000/- |
| (ii) | ఒక సంవత్సరానికి మించి పది సంవత్సరములకు మించని కాలావధికి లైసెన్సును ఉద్దేశించినపుడు | ప్రతి సంవత్సరానికి లేదా అందులో కొంత భాగానికి రూ. 1,000/- |
| (iii) | పది సంవత్సరములకు మించిన కాలావధికి లైసెన్సును ఉద్దేశించినపుడు. | రూ. 25,000/- |

## ఉద్దేశాలు - కారణాలు

రాష్ట్రంలో వ్యాపార కార్యకలాపాలు పెరిగిన కారణంగా దేశీయ మరియు అంతర్జాతీయ మార్కెట్‌లో ప్రముఖ పేరుగాంచిన మరియు ప్రతిష్ఠ కలిగి నిర్దిష్ట నామము/బ్రాండ్లు మరియు ఉప-బ్రాండ్లతో దుస్తులు, ఎలక్ట్రానిక్స్ లేదా ఏవేని వస్తువులు/సేవల వ్యాపారములో ఉన్నట్టి అనేక జాతీయ, బహుళ/అంతర్జాతీయ కంపెనీలు, ఫర్మ్‌లు, వ్యక్తులు లేదా ఇతర సంస్థలు తమ సొంత రిటైల్ ఔట్‌లెట్‌లు, ఫ్రాంఛైజీలు, వ్యాపార భాగస్వాములు, పంపిణీదారులు మొదలైన వారి ద్వారా తమ వ్యాపారాన్ని లేదా ఏదేని పురోగతిని నిర్వహిస్తున్నాయి. తమ వ్యాపారాన్ని విస్తరించే ఉద్దేశ్యంతో ఈ వ్యక్తులు/సంస్థలు తమ వ్యాపార భాగస్వాములుగా స్థానిక డీలర్లు, ఫ్రాంఛైజీలు, పంపిణీదారులను నియోగించుకుంటున్నాయి మరియు నిర్ణీత ఆవరణలో వారికి కన్‌సైన్‌మెంటు ప్రాతిపదికపై స్టాకును సరఫరా చేస్తున్నాయి. ఈ ఫ్రాంఛైజీలు, ప్రధాన సంస్థ నిర్దేశించిన నిబంధనలు మరియు షరతులను అనుసరించి నిర్ణీత ఆవరణలో నిబంధిత ఉత్పత్తులను బట్వాడా చేయవలసి/విక్రయించవలసి ఉంటుంది.

పైన చెప్పిన ప్రయోజనము నిమిత్తము ప్రధాన సంస్థ, ఒక నిర్దిష్ట కాలావధి పాటు తమ బ్రాండెడ్ లేదా సబ్ బ్రాండెడ్ ఉత్పత్తులను బట్వాడా చేయుటకు/విక్రయించుటకుగాను సదరు ఫ్రాంఛైజీలు మొదలగు వారితో ఒప్పందములను కుదుర్చుకొని లైసెన్సును ఇస్తున్నాయి. ఏ ఒప్పందముల ద్వారా లైసెన్సు గ్రాంటు చేయబడినదో అట్టి ఒప్పందములు, లైసెన్సు కాలావధి మరియు లాభములో వాటా లేదా నికర అమ్మకముల విలువలో వాటా లేదా నెలవారీ ప్రాతిపదికపై లేక వార్షిక ప్రాతిపదికపై అద్దె లేదా ఫీజు రూపంలో లేదా ఏదేని ఏక మొత్తంగా లైసెన్సుదారు అంటే స్థానిక ఫ్రాంఛైజీకి చెల్లించవలసిన ప్రతిఫలమునకు సంబంధించిన ఖండములను కలిగి యుండును.

ప్రస్తుతము, భారత స్టాంపు చట్టము, 1899కి గల అనుసూచి I-ఏలోని 33వ అనుచ్ఛేదము ఈ రకముల పత్రాలకు వర్తించదు. సాధారణముగా, ప్రోత్సాహం అవసరమున్నట్టి వ్యాపారములో ఆసక్తిని ప్రోత్సహించు లేక పురోగమింపచేయు సందర్భంలో పై పత్రములను ప్రధానముగా వ్రాసుకొనుట జరుగుతుంది. ఎందుకంటే అవి రాష్ట్రములో వ్యాపార కార్యకలాప అభివృద్ధికి దోహదపడుతాయి. వ్యాపార వర్గానికి గరిష్ట ప్రయోజనాలను కల్పించడానికిగాను మరియు అత్యధిక ప్రజాహితము దృష్ట్యా, పై రకమైన లైసెన్సు పత్రాలను ఇంకా తక్కువ స్టాంపు డ్యూటీతో 33వ అనుచ్ఛేదములోని క్రొత్త ఖండము (డి)లో చేర్చుట వాంఛనీయమని భావించడమైనది.

అందుచేత, ఈ బిల్లు పై చర్యను అమలుపరచుటకు ఉద్దేశిస్తున్నది.

ధర్మాన ప్రసాదరావు
రెవెన్యూ, రిజిస్ట్రేషన్లు మరియు
స్టాంపుల శాఖ మంత్రి.

## ప్రదత్త శాసన నిర్మాణమును గురించిన వివరణ

బిల్లులోని ఖండములు 1(3) వాటిలో నిర్దిష్టపరచబడిన విషయాలకు సంబంధించి అధిసూచన జారీచేయుటకు మరియు సాధారణముగా చట్టపు ప్రయోజనములను నెరవేర్చుటకు ప్రభుత్వమునకు ప్రాధికారమునిస్తున్నది.

ఆ విధంగా జారీచేయబడినట్టి అధిసూచన చాలావరకు ప్రక్రియాపరమైన విషయాలకు ఉద్దేశించినవే. వాటిని రాష్ట్ర శాసనమండలి ఉభయ సదనముల సమక్షమున ఉంచవలెను మరియు అవి శాసనమండలి చేయు ఏవేని మార్పులకులోనై ఉండును.

కనుక, ప్రదత్త శాసన నిర్మాణమును గురించిన బిల్లులోని పై నిబంధన సాధారణమైనది మరియు ప్రధానంగా ప్రక్రియాపరమైన విషయముల కొరకు ఉద్దేశించబడినది.

ధర్మాన ప్రసాదరావు
రెవెన్యూ, రిజిస్ట్రేషన్లు మరియు
స్టాంపుల శాఖ మంత్రి.

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.**

భారత స్టాంపు (ఆంధ్రప్రదేశ్ సవరణ) బిల్లు, 2022ను రాష్ట్ర శాసనమండలి ఆమోదించిన పిమ్మట గవర్నరు భారత సంవిధానములోని 254(2)వ అనుచ్ఛేదము క్రింద రాష్ట్రపతి పర్యాలోచన మరియు అనుమతి కొరకు ప్రత్యేకించవలెను.

ధర్మాన ప్రసాదరావు
రెవెన్యూ, రిజిస్ట్రేషన్లు మరియు
స్టాంపుల శాఖ మంత్రి.

**పి. బాలకృష్ణమాచార్యులు,**
రాష్ట్ర శాసన మండలి కార్యదర్శి.

Printed by the Commissioner of Printing at A.P. Legislative Assembly Printing Press, Amaravati.